# చెప్పుల జోడు

రచన : శ్రీ ఓగేటి శివరామకృష్ణ

ఆ చెప్పులజోడు కాంతాపతి యెప్పుడు కొన్నాడో యేమో నాకు తెలియదు గాని, దాన్ని సుమారుగా నాలుగయిదుఏండ్లనుంచి, అతగాడి వద్ద నున్నదన్న సంగతిమాత్రం నాకు తెలుసు. అయితే నాలుగయిదుసంవత్సరాలకాలం ఒకే ఒక చెప్పులజోడు ఉందంటే నాకే కాదు...మీ కందరకూ ఆశ్చర్యం కలుగుతుంది.

కాంతాపతి మంచి స్థితిమంతుడై యున్న పెద్దమనిషై యుండి యేమిటో నాలుగయిదు అతుకులతో ఉన్న ఆ చెప్పులజోడుకోసం అలా ఆరాటం చూపిస్తాడంటే... నాకు కారణం తెలియకపోయినా, అసలు విషయం తెలుసుకోవాలని ఆదుర్దా నాలో హెచ్చుగా ఉంటూండేది.

అందుకనే కొద్దిరోజులక్రితం...సంగతి సందర్భాలు తెలుసుకొందామని, శ్రీరామనవమిపందిళ్లోకి నేరుగా వెళ్ళినవాణ్ణి వెళ్ళినట్లుగా ఉండక, అతగాడిచెప్పులజోడు జాగ్రత్తగా మారుమూల రహస్యంగా దాచివచ్చి ఏం జరుగుతుందో అని చూశా...

అక్కడ ఒరిగిన పాటకచ్చేరీమీద ధ్యాసయే మాత్రం కాంతాపతి చూపాడో యేమో గాని, 'ఏమిటోయ్...వెళ్ళిపోదామా' అని నే అనటమే తడవుగా, 'సరే' అని పందిరి చివరకు నాతో కలసివచ్చేశాడు. అయితే మేం చెప్పులజోళ్ళు తొడుక్కొని వెళ్ళటమే తర్వాయి.

నే మామూలుగా నా జోడు తొడుక్కొని ముందేం జరుగుతుందో అని తలస్తూంటే 'అనుకొన్నట్లే అయింది' అంటూ కళ్ళనీళ్ళపర్యంతం కాంతాపతి చూసేసరికి కారణం బోధపడినా నాకు సంగతిసందర్భాలు తెలుసుకోవాలన్న ఆరాటం కల్గింది.

'ఏంటోయ్' అన్నా .. అయింది... నా చెప్పులజోడు ఎవడో కొట్టేశాడు'—

'ఓస్...ఆ...చి. నీజోడేనా...శని విరగడయింది. ఈవాళే మరోటి కొందాం... ఇంతటితో నీ శనీ చెప్పులజోడుశనీ విరగడైంది అన్నా'

'అట్లా గంటా వేమిటోయ్'—అన్నాడు కాంతాపతి విచారం వెతిబుచ్చుతూ బిక్కమొగంతో'

'మరి కాక—వెధవచెప్పులు పోయినందుకే అంత బాదపడతా వేమిటోయ్'

"ఛా...ఆ చెప్పులు పోతే మరో చెప్పులు కొనుక్కోవచ్చు. దాని క్కాదు'—

'మరి...'

'అలాటి చెప్పులు మరి దొరుకుతాయటోయ్'—


'ఏమిటోయ్—పిచ్చిగా మాట్లాడుతావ్'—

'కాదు—అలాంటి చెప్పులు మరి నాకు దాసియెత్తుధనం యిస్తే దొరుకుతాయటోయ్. అది కొన్న వేళావిశేషం అలాంటిది'.

'ఏమిటో చాలా వింతగా మాట్లాడుతున్నావ్'—అన్నా.

'అవును నే మాట్లాడేది నీకు వింతగానే కనపడుతుంది...అయ్యో...నిష్కారణంగా నిక్షేపంలాంటి చెప్పులజోడు పోగొట్టుకొన్నానే—ఇక్కడక రాకపోయినా బాగుండేది...అయిదు సంవత్సరాలకాలం అనుభవించాను. ఫలితం...ఆజత దొరకటం నా అదృష్టమనుకొని సంతోషించాను. అనుకొన్నట్లు నా అదృష్టం గూడా పడింది. ఎన్నో యీ జతకొన్న తరువాత నా కనుకూలంగా జరిగాయి. ఏలాటి కష్టాన్నయినా యీ జత మూలకంగా సునాయాసంగా దాటిపోవచ్చునను కొన్నా... నాకు ముందువెనుకలు, ఆత్మగతుణాలు తెల్పేది... యీ జత అనే యింతకాలం ఆనందంగా కాలం గడిపా... ఎవడో నా జత కొట్టేశాడు. నా అదృష్టం తనవశం చేసుకొన్నాడు...నా పొట్ట కొట్టేశాడు'—

'ఏమిటోయ్...ఆలా అఘోరించుతావ్. ఇంతకీ పోయిన చెప్పులజోడునకేగా నీ యీ బాధంతా— అంత బాధపడకు...



వరంగల్ సమాజయువకసభ కార్యవర్గసభ్యులు, సభాధ్యక్షులు శ్రీ మధుసూదన్ జీ

నీకు అంతగా కావలసివస్తే...నా డబ్బుతోటే నీకు నచ్చినరకం చెప్పులజోడు కొనియిస్తా'.—అన్నా.

'ఆ...దాని కంటావ్'—అంటూ ఏమిటో అనిర్వక్తవ్యథ ననుభవిస్తున్నట్లు అనసాగాడు.

'పోనీ మరోపని చెయ్యవచ్చు. నీది పోయింది పాతజత. ఇక్కడ అనేకరకాల జోళ్లున్నాయి...నీ జోడు కొట్టేసినవ్యక్తికి తగిన శాస్తి చెయ్యలేకపోయినా...నీ జోడు కిమ్మత్తు కంటె, హెచ్చు కిమ్మత్తు చేసే జోళ్లు యిక్కడ అనేకం ఉన్నాయి. అందులో యేదో ఒకటి కొట్టేసినట్లయితే విధంచెడినా, ఫలం అయినా దక్కుతుంది!

'అయితే...నన్ను ఆవిధంగా...తలుస్తున్నావన్నమాట'—

'తలచక—కాకపోతే అరిగిపోయిన పాతచెప్పులకోసం విచారం వెళ్ళబోసే వాణ్ని నే యెక్కడా చూడలేదోయ్'

'అదికాదోయ్...బాబూ...ఆ పోయిన నా జత దొరికినట్లయితే మన ఊరిదేవుళ్లకు చేరి నాలుగుకొబ్బకాయలు కొడతాను...నువ్వు యేం చెయ్యమన్నా చేస్తాను'—

'అసలు ఆ చెప్పులమీద అంత అభిరుచి కల్గటం'—

'ఏమిటేమిటి...చదువుకు స్వస్తి చెప్పినప్పటినుంచీ యీ జోడే నన్ను యెన్నో ఆపదలనుండి రక్షించింది...'

'బలే వింతగా రోయ్ నీ మాటలు. చెప్పులజోడేమిటి—ఆపదలనుండి రక్షించటం ఏమిటి' — 'పోనీ ఆపదలు కాదనుకో అనుగ్రహాలనుకో...

'ఏమయితే నేమిటి ఎంతో మేలు ఆ జతవల్ల పొందాను. అలాంటిదాన్ని పోగొట్టుకొన్నానంటే'—

"ఏం పొందావేమిటి అంటావా ... నీకిదంతా హేళనగా కన్పిస్తుంది. సరిగ్గా చెప్పులజోడు కొన్నరోజునే మన యింటర్మీడియెటు పరీక్షాఫలితాలు పడ్డాయి. ఏలాగా పరీక్ష తన్నివేస్తుందని తలపోసిన నేను సరిగ్గా యీ జోడు కొన్నరోజునే—ప్యాసయినట్లుగా వార్తరావటం జరిగింది." అంతే కాదు. సరిగ్గా ఈ జోడు కొనేముందు పెండింగులో ఉన్న మా తాలూకు దావా ఒకటి ...జోడు తొడుక్కొని చిక్కగా చిక్కగా చిక్కసారి కోర్టు యెక్కేటప్పటికి మా తరఫయింది:

నే కోరుకొన్న పిల్ల నాకు వివాహంచేయటానికి మా తల్లిదండ్రులు లంగీకరించలేదు. ఎంతో బ్రతిమిలాడాను. ఎన్ని చెప్పినా పనేమిరా...అదేమిటో గాని ఆ జోడు కొన్న తర్వాత—. ఏం మహత్యమో గాని...అది తాయత్తులా వాళ్ళమనస్సుల్ని మార్చి, నే కోరుకొన్న అమ్మాయిని వివాహం చేసుకొనేటట్లు చేసింది...

ఉద్యోగంలోనికి నర్శా...వలిగిస్తున్న యీ ఉద్యోగంలో యిప్పటికీ ఉన్నత అంతస్థు పొందానంటే నా తెలివితేటలు, స్వప్రయోజనం వల్ల మాత్రంగాదు...ఏమయినా నా జోడుమూలముగానే: నిప్పులు కక్కే ఆఫీసర్లందరూ...ఆ జోడుతో లోనికి ప్రవేశించే నన్ను చూచి మెత్తపడిపోయి, యెక్కడలేని గౌరవం చూపేవారు.

అంతెందుకూ...మావా ళ్ళెవరూ ఆడపిల్లలకనే అదృష్టం నోచుకోలేకపోయారు... అది స్వప్రయోజనంవల్ల కాదు...నా జోడు మహత్యంవల్ల నే కోరుకొన్న ఆడపిల్ల నా యింట వెలసింది...

ఆ జోడుతో బజారులోనికి వడితే... ఎంతో గౌరవం జరుగుతూ యుండేది...ఇది తొడుక్కొన్నట్లయితే యెక్కడా గర్వం కన్పించేదికాదు...అలాటి...

'ఇంతేనా మరేమేనా ఉందా?'

'ఇంకేం కావాలి—' అది జాలదు... నిర్భాగ్యుడ్నయి ... వచ్చి...అదృష్టదేవతను చేతులారా గెంటి వేశా...మాయదారి శ్రీరామనవమి ...న న్నిలా తీసుకొచ్చి యింత పని చేసింది'—

'బాగుంది...పిచ్చివాడా...ఈలా పాత చెప్పులజోడుకోసం బాధపడేవాడ్ని నే యెక్కడా చూడలేదు. మరోటి కొనుక్కొందాం అంటూంటే—'

'నీకు ఆలాగే ఉంటుందిఅవున్లే... ఎంతకన్నా నా...అదృష్టదేవతకు సమాన మవుతుందా'—

మరి నాకు వోపిక లేకపోయింది. తోడుగానూ యీ చెప్పులజోడుసంభాషణ శ్రీరామనవమి పందిట్లోనే జరుగుతోంది...దూరం




1 తులముటిన్నులలో అన్నిచోట్ల దొరకును.
శ్రీ అంబాళ్ అండు కంపెని,
తపాలు పెట్టె నెం. 3, మదరాసు.

నుంచి వింటున్న శ్రోతలకు మా సంభాషణ పిచ్చివాళ్ళవాగుడులాగా కన్పడటమే కాకుండా వినేదానికి కూడా అడ్డు కల్గించినవాళ్ళ మవుతాం. అందువల్ల మరి అంతటితో కథ నాపుచేయటం మంచిదని యుద్దేశించి, జాగర్త చేసిన ప్రదేశందగ్గరకు తీసుకొనివెళ్లి, వెతుకుతున్నట్లుగా నటిస్తూ: 'మరి ఒకవేళ దొరికితే నాకేమిస్తా' వని ప్రశ్నించా...

'ఓస్...ఏం కావలిస్తే... అది. మరి సందేహం అవసరం లేదు—'

'ఏం అక్కర్లేదు గాని...ఓ అరకప్పు కాఫీనీళ్లు పోయించు చాలు' అన్నా చాప క్రింద జోడు బైటపడేస్తూ!

---

# విజ్ఞానవిశేషాలు

(36-వ పేజీ తరువాయి)

కూచునేవాడు. తలెత్తేవాడు కాదు. మొదట్లో ఏవో మాటలు చెప్పి వేళ్లతో సంజ్ఞలుచేసి నేర్పబోయినాడు. అదేమీ లాభం లేకపోయింది. ఇది పనిగాదని అక్షరాల దగ్గర్నించి సులువైన అక్షరాలు పలకడం నించి ఆరంభించారు. రోజుకి పావుగంట సాధన చెయ్యగా అసలువాడు తలెత్తిచూసేసరికే కొన్నివారాలు పట్టింది. ఆతరవాత అచ్చులు పలికేసరికి అయిదు మాసాలుపట్టింది. ఆపైన పూర్తిగా తిరిగి మాటలు వచ్చేసరికి ఏడాదిన్నర పట్టింది. ఏమైతేనేం మాట్లాడేప్రజ్ఞ పూర్తిగా తేరుకుంది. ఇలాగే మరికొన్ని కేసుల్ని సాధించేసరికి ఈపద్ధతిని అమెరికాలో అందరు డాక్టర్లు అనుసరించడం ఆరంభించారు. ప్రత్యేకంగా ఇందుకోసమే కొన్ని ఆస్పత్రులు స్థాపితమైనాయి. డాక్టర్లు చేపట్టిన కేసుల్లో విఫలమైన వేవీ ఇంతవరకూ లేవు.

అంటే మనం మెదడులో సగం భాగాన్నే ఉపయోగిస్తున్నామన్నమాట. మిగతా సగం భాగం వినియోగపడటంలేదు. ఉపయోగపడుతున్న భాగంలో ఏకేంద్రానికి దెబ్బ తగిలి అశక్తమైపోయినా, పోయిన ప్రజ్ఞని మరమ్మతు చేసుకోడానికిగాను దానికి జంటగా మరొకదాన్ని దేవుడు సిద్ధంచేసి పెట్టాడన్నమాట మోటార్లవెనకాల వేలాడే అయిదోచక్రం మాదిరిగా.

[సాటర్డే ఈవనింగ్ పోస్టనించి]

---

# 'నిఘామాను'సహాయం

(8-వ పేజీ తరువాయి)

ఇదేవిధముగ యావత్ భారతదేశములోను తగు ఏర్పాట్లు చేయవలెనని భారతప్రభుత్వ ఆహారశాఖఉపసంఘమువారు సూచించి నమూనా ఒకటి వ్రాశినారు. కాని మన రాజధానికి ప్రస్తుతము అది భారీయగునట్లు తోచినందున మదరాసు ప్రభుత్వమువారు చిన్న ఎత్తున ఒక స్కీము తలపెట్టిరి.

ఈ ప్రకారము ముందుగ పైనచెప్పిన జిల్లాలలో మొత్తము 12 ఫిర్కాలయందు వచ్చే పంటకాలమునకు అమలుకు వచ్చును. అప్పటి అనుభవమునుబట్టి దాని వ్యాప్తి యుండును.

ప్రతిఫిర్కాలోను మంచి అనుభవశాలి అయినటువంటి ఉత్తమపద్ధతులలో వ్యవసాయము చేయ కుతూహలము శక్తి గల నిఘామాను అను ఒకరిని నియమించెదరు. ఇతనిని గౌరవప్రచారకుడని చెప్పి నెలకు ప్రయాణ ఖర్చులు వగైరా రు. 50/-లు ఇచ్చెదరు. ఇతనికి సహాయముగ వ్యవసాయశాఖ మేస్త్రీ వుండును. ఈప్రచారకుడు స్థానిక వ్యవసాయశాఖాధికారితో జతపడి పని చేయును. మేస్త్రీ సహాయముతో అనేక రైతుల స్వంతభూములలోనే కొత్తయెరువులు వగైరా తెలియగలందులకు చిన్న మళ్లు కేటాయించి సాగుచేసి చూపించును. తాలూకాకు ఇటువంటి మళ్లు 50 ఏర్పాటు చేయును. మడికి సెం. 0-25లు. ఇంతేగాక ఈప్రచారకుడు వీలయినన్ని గ్రామములు తిరిగి గ్రామ వ్యవసాయసంఘములు నిర్మించి ప్రదర్శనములు నడిపి ఇంకా ఇతరవిధముల వ్యవసాయసౌభాగ్యమునకు కృషిచేయును. మామూలుగ వ్యవసాయశాఖవారికి అందుబాటులో లేని గ్రామములను ఇతడు ముఖ్యముగ చూచును.

ఈ మద్దతుకు తోడు మదరాసుప్రభుత్వము వారు గ్రామకూటములు లేక సర్వార్థసహకారసంఘములను ఏర్పరచి ఈ రెండువిధముల సర్వతోముఖమైన వ్యవసాయములో అభివృద్ధి సంకల్పించియున్నారు. గ్రామములో సాగుకు లాయకయిన భూమియావత్తు శ్రేష్ఠమైవిధముగ ఉపయోగపడునట్లున్ను గ్రామస్థులకు కావలసిన వ్యవసాయఉపకరణములు యావత్తు వారికి సులభముగ గ్రామములోనే లభించునట్లు ఈ గ్రామకూటముల స్కీము ఉద్దేశించబడినది.



ఉబ్బసపు రోగము నకు



శాస్త్రయుక్తమైన చికిత్స

ఉబ్బసపురోగము చిటికలతోనూ మంత్రములతోనూతదితర విధములైన ఔషధములతోనూ అప్పటికప్పుడు తగ్గినట్లు కనిపించినా ఈ మందులవలన అది దీర్ఘరోగముగామారుట తప్ప ఏమియు లాభము లేదు.

**పురోహిత శ్వాసహరి** అనేక సంవత్సరములుగా వైద్య శాస్త్రమునకు తెలిసినదే. ఉబ్బసమునకు సరియైన శాస్త్రయుక్తమైన మందు యిదే అని అందరికీ తెలిసినదే. చక్కగా జీర్ణం **అవుతుంది.** క్రమక్రమంగా ఆరోగ్యం **చేకూరుతుంది. ఊపిరితిత్తులు** బలపడుతవి. **ఉబ్బసం శాశ్వతంగ నివారణ** మగునుమంచి కెమిస్టు **లందరివద్ద 3. ఔ. 6. ఔ. 12. ఔ.** ల సీసాలలో రు. 3/8. రు. 6/-. 10/- లకు దొరకును. లేదా డాక్టర్ పురోహిత్ ఫార్మసీ కొల్హాపూర్, యస్. యమ్. సి. గారికి వ్రాయుడు.



పురోహిత శ్వాసహారి

మద్రాసు స్టాకిస్టులు: ఆప్పా అండ్ కో., చైనాబజారు (2) జే. బాలాభాయ్ అండ్ కో., 260 చైనాబజారురోడ్డు, (3) దాదా అండ్ కంపెనీ, నైనియప్పనాయకన్‌వీధి; రాజమండ్రి, ఈశ్వర్‌దాస్ అండ్ కో., బెజవాడ, బెజవాడ మెడికల్ స్టోర్సు: విశాఖపట్నం; వైజాగ్ మెడికల్ స్టోర్సు; సికింద్రాబాద్, పండలిక్ అండ్ కో; సుబ్రిక్‌వీధి; నెల్లూరు, వి. ఆర్. గోపాల్ బ్రదర్సు, ట్రంకురోడ్డు; ఒంగోలు, ధన్వంతరి మెడికల్ స్టోర్సు, గుంటూరు, మెడికల్ అండ్ ఆప్టికల్‌ఎంపోరియం; గుడివాడ, గుడివాడ మెడికల్ స్టోర్సు; ఏలూరు, రావు మెడికల్ స్టోర్సు; కాకినాడ, లక్ష్మీనారాయణ అండ్ కో., మచిలీపట్నం, మెడికల్ స్టోర్సు.